




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ 'జనన మరణాల' **మధ్యలో** తానుంటే తాను **జీవుడు.**

**తనలో** 'జనన మరణాలు' ఉంటే తాను **దేవుడు.**

❖ **అవ్యక్తం** నామరూపాలు పొంది జీవునిగా వ్యక్తమయింది.

వాటిని వదిలించుకుంటే జీవుడే '**దేవుడు**'

❖ **దేవుడు ఉన్న చోటును** కనుక్కోవడం కష్టమేమి కాదు.,

దేవుడు **లేని చోటును** కనుక్కోవడమే **కష్టం.**

❖ దేవుణ్ణి ప్రత్యక్షం చేసుకునే ప్రయత్నం- **సాధన.**

ప్రత్యక్షమే దేవుడు అని ఉండడం - **సిద్ధి.**

❖ **దేవుడికి** అన్యం లేదు - కనుక **బంధం** లేదు.

**జీవుడికి** ఉనికి లేదు - కనుక **మోక్షం** లేదు.

❖ సాధన వల్ల **దేవుడు** కనబడడు.,

కనబడేదంతా **దేవుడే** అని తెలుస్తుంది.